బోనాలతో తరలివెళ్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

రెగ్యులరైజ్ అయ్యేలా చూడు తల్లీ..

- బోనాలతో పోచమ్మ తల్లికి సమగ్రశిక్షా ఉద్యోగుల మొక్కులు

జగిత్యాల, డిసెంబర్ 23: తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో సమగ్రశిక్షా ఉద్యోగులు ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి, బోనాలు సమర్పించారు. ఆర్డీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్, తహసీల్ చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా లోకమాత పోచమ్మ తల్లి దేవాలయానికి డప్పుచప్పుళ్లు, పోతరాజుల వేషధారణలు, పెద్ద పులుల వేషధారణలతో తరలివెళ్లారు. కేజీబీవీ జగిత్యాలకు చెందిన సీఆర్టీ నీరజ అమ్మవారి వేషధారణలో అలరించారు. తమను రెగ్యులరైజ్ చేసేలాచూడాలని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నామన్నారు. అనంతరం ర్యాలీగా టవర్ సర్కిల్ మీదుగా ఆర్డీవో ఆఫీస్‌కు చేరుకున్నారు.

అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

- పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలి
- కలెక్టర్ బీ సత్య ప్రసాద్
- ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

తమ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ సత్యప్రసాద్‌ను వేడుకుంటున్న వృద్ధ దంపతులు వెంకటి-లక్ష్మి

జగిత్యాల రూరల్, డిసెంబర్ 23: ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను పెండింగ్ ఉంచకుండా.. ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గౌతమ్‌రెడ్డితో కలిసి 36ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించి, సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఇక్కడ ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు ఉన్నారు.

కార్యదర్శి లంచం అడుగుతున్నడు..

బీర్‌పూర్ మండలం రంగసాగర్ జీపీలో 2016 నుంచి మల్టీపర్పస్ కార్మికుడిగా పని చేస్తున్న. కార్యదర్శి తన వివరాలను ఆన్‌లైన్ చేయమంటే ₹10వేలు అడుగుతున్నడు. మూడేండ్లుగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న రాజేందర్ వివరాలను కార్యదర్శి ఆన్‌లైన్ చేశాడు. తన వేతనం ₹5వేలు అయితే అందులో ₹500 కట్ చేసుకుంటున్నాడు. ప్రభుత్వమే డబ్బులు తక్కువ పంపిస్తుందని చెబుతున్నాడు. ఇష్టం ఉంటే ఉద్యోగం చేయి, లేకపోతే బంద్ చేయమంటున్నడు.

- శాఖాపురం తిరుపతి, రంగసాగర్ (బీర్‌పూర్)

మా ఇంటికి పోనిస్తలేరు

జగదేవ్‌పేటలోని తమ పట్టా భూమిలో సొంతంగా ఇల్లు కట్టుకున్నాం. మా ఇంటి నుంచి వెళ్లే రహదారిని గ్రామానికి చెందిన ఓ కుటుంబం కబ్జా చేసి.. బండరాళ్లు అడ్డంగా పెట్టి మా ఇంటికి పోనివ్వడం లేదు. ఈ విషయమై తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, కార్యదర్శులకు ఫిర్యాదు చేశాం. గతంలో ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా, కార్యదర్శి ఇద్దరికి నోటీసులు అందజేశారు. దర్యాప్తు కోసం అధికారులెవరూ రాలేదు. సమస్యను పరిష్కరించాలి.

- నూకల మల్లయ్య-నరవ్వ, జగదేవ్‌పేట (వెల్గటూర్)

ఉపాధి కల్పించాలి

మాది మల్లాపూర్ మండలం వీవీరావుపేట. తాను పుట్టుకతోనే దివ్యాంగుడిని. తనకు ఉపాధి నిమిత్తం వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకుంటా. బ్యాంక్ నుంచి లోన్ ఇప్పించి ప్రభుత్వం తనను ఆదుకోవాలి.

- అన్నపు రాజేందర్, దివ్యాంగుడు (మల్లాపూర్)

చర్యలు తీసుకోవాలి

లక్షెటిపేట్‌కు చెందిన అవునూరి యేసయ్య జగిత్యాల జిల్లా రాయపట్నంలో ఉంటున్నాడు. అన్యమత ప్రచారం చేస్తూ బలవంతపు మత మార్పిడులకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. గ్రామంలో లేని చర్చి కోసం ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తూ.. ప్రొసీడింగ్ కాపీలను మంజూరు చేయించుకుంటున్నాడు. యేసయ్యపై చర్యలు తీసుకోగవాలని విశ్వహిందూ పరిషత్, హిందువాహిని నాయకులు వేముల సంతోష్, జిట్ట వేణి అరుణ్ కుమార్, శ్రీకాంత్ కోరారు.

- విశ్వహిందూ పరిషత్, హిందువాహిని నాయకులు

మా కొడుకులు పట్టించుకోవడం లేదు

మాది పెగడపల్లి మండలం దీకొండ. మాకు ముగ్గురు కొడుకులు, నలుగురు బిడ్డలు. 3.20ఎకరాల భూమి ఉన్నది. కౌలుకు భూమిని ఇచ్చి వచ్చిన డబ్బులతో కాలం వెల్లదీస్తున్నాం. 15రోజుల నుంచి భూమికి చెందిన కరెంట్‌ను ఫ్యూజ్‌లను పెద్ద కొడుకు లింగయ్య తీసుకున్నాడు. ఇలా ఎందుకు చేశావన అడిగిన మిగతా ఇద్దరు కొడుకులు సతీశ్, ప్రభాకర్‌పై దాడి చేసి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయించిండు. వృద్ధాప్యంలో ఉన్న తమకు పోషణ నిమిత్తం కొడుకుల నుంచి బత్తెం ఇప్పించండి.

- ఎలగందుల వెంకటి-లక్ష్మి, దీకొండ (పెగడపల్లి)

అటవీ భూములను రక్షించాలి

మెటపల్లి మండలం ఆత్మకూర్‌లోని అటవీ భూమిని కొందరు రాత్రి వేళల్లో చదును చేస్తున్నారని, వారి బారినుంచి భూమిని కాపాడాలని గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు కోరారు. ఈ అటవీ భూమికి సరిహద్దులు పెట్టి, రక్షణ గోడను నిర్మించాలన్నారు.

దివ్యాంగుడితో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

ఫిర్యాదు పత్రం చూపిస్తున్న శాఖాపురం తిరుపతి

సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్న మల్లయ్య-నరవ్వ

మారుతీనగర్: జాతర మహోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు

మారుతీనగర్/మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 23: ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని శ్రీ మల్లన్న ఆలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నేమూరి సత్యనారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, నాయకులు సురేశ్‌రెడ్డి, పుప్పాల నర్సయ్య, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

కథలాపూర్, డిసెంబర్ 23: అంబారిపేట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 60మందికి కంటి పరీక్షలు చేయగా, 23మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. రేకుర్తి కంటి దవాఖానలో ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ వైద్యుడు ప్రభాకర్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, సభ్యులు ఉన్నారు.

పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవం

నామాపూర్ జడ్పీ పాఠశాలలో విద్యార్థుల చార్ట్స్ ప్రదర్శన

పెగడపల్లి, డిసెంబర్ 23: నామాపూర్, పెగడపల్లి జడ్పీ పాఠశాలల్లో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. గణిత ప్రదర్శన, చార్ట్స్, గణిత నమూనాలు, గణిత సూత్రాలు, వ్యాసరచన, కవితా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కరీంనగర్‌లోని అల్ఫోర్స్ స్కూల్‌లో నిర్వహించిన మాథ్స్ టెస్ట్‌లో ప్రతిభ చూపి పెగడపల్లి ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు గగులోత్ కార్తీక్, అజ్మీరా కార్తీక్‌కు నగదు బహుమతి పొందినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ ఎంఈవో సులోచన, హెచ్ఎం లలిత, ఉపాధ్యాయులు లచ్చయ్య, శ్రీనివాస్, పరమేశ్వర్, తదితరులు ఉన్నారు.

ముందస్తు క్రిస్మస్ సంబురాలు

కేక్ కట్ చేస్తున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 23: జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను టీఎన్జీవో అధ్యక్షుడు మిర్యాల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడ నేతలు మహమూద్, రవిచంద్ర, శ్రీనివాస్, స్వామి, రాజేశం, సుగుణాకర్, మధుకర్, హరిప్రసాద్, నర్సయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, మమత, శ్రావణి, పైని మాత్యు, స్వప్న, లావణ్య, కవిత, తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించాలి

మున్సిపల్ ఆఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

కోరుట్ల, డిసెంబర్ 23: గూడు లేని నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు తిరుపతినాయక్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరుపేదలకు ఇండ్లు కేటాయించాలని పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నారు. పెరిగిన ముడిసరుకుల ధరలను దృష్టిలో ఉంచుకొని ఇంటి నిర్మాణానికి ₹10లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు. అంతకు ముందు కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

'పుడమిపుత్ర' అవార్డు గ్రహీతకు అభినందన

ఉత్తమ రైతు దంపతులను సన్మానిస్తున్న దావ వసంత సురేశ్

సారంగాపూర్, డిసెంబర్ 23: యాదగిరిగుట్టలో నిర్వహించిన జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులో పెంబట్ల గ్రామానికి చెందిన బండారి వెంకటేశ్-విజయ దంపతులు పుడమిమిత్ర పురస్కారం అందుకున్నారు. ఈ క్రమంలో సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీతలను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆరు గాలం శ్రమించి.. దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ నాయకులు తేలు రాజు, అత్తినేని నరేశ్, చిగిరి రాజిరెడ్డి, మైదం ప్రభాకర్, తేలు ప్రమోద్, బాదినేని శంకర్, బండారి వెంకటేశ్, రామగిరి రాజిరెడ్డి, బాదినేని వెంకటేశ్, ఒడ్నాల రాజేశం, తదితరులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోలు

మెట్‌పల్లి రూరల్/మల్లాపూర్, డిసెంబర్ 23: మెట్‌పల్లి ఎంపీడీవోగా మహేశ్వర్‌రెడ్డి, మల్లాపూర్ ఎంపీడీవోగా శశికుమార్‌రెడ్డి సోమవారం మండల పరిషత్ కార్యాలయాల్లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారిని పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సమష్టి సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మెట్‌పల్లి, డిసెంబర్23: కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్ కల్వకుంట్ల మంగళవారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, మండల పరిషత్‌లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయనున్నారు. మెట్‌పల్లి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయనున్నారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తారు. సాయంత్రం కోరుట్ల మండలం అయిలాపూర్‌లో జిమ్‌ను ప్రారంభిస్తారని క్యాంప్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Branch Khanapur, Dist. Nirmal agreed to accord Loan to **Borrower:** Muddam Sri Rangam S/o Muddam Ramulu, Age 46 Yrs, Occ:Business, R/o H.No.1-5-91/1, Sai Ram Colony, Metpally Town and Mandal, Jagtial (Dist) mortgage of the schedule referred property of **Muddam Sri Rangam & Velmala Raja Reddy** (Co-Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY - A

(Mudda Srirangam & Velmala Raja Reddy)

That the Open Place comprised under Sy No.691/(A) admeasuring 166.88 Sq.Yds equal to 139.52 Sq.Mtrs situated near to H.No.1-5-91/1, Ekalavanya Nagar, Metpally Town and Mandal, Jagtial District, within the limits of Municipality, Metpally, under the jurisdiction of Registration District Karimnagar, Registration Sub-District Metpally.

Bounded as below: East:3 Fts wide own way, **West:**Open place of Jella Ganga Pochaiah, **North:** H.No.1-5-91/1 of Muddam Srirangam, **South:** Open place of Badugula Raju

SCHEDULE PROPERTY-B

(Muddam Sri Rangam)

That the Open Plot comprised under Sy No.54 admeasuring 100 Sq.Yds equal to 83.61 Sq.Mtrs situated near to H.No.5-2-157, Govt S.C.Boys Hostel area, Metpally Town and Mandal, Jagtial District, within the limits of Municipality, Metpally, under the jurisdiction of Registration District Karimnagar, Registration Sub-District Metpally. **Bounded as below: East:**Open Place of Vendor, **West:**Open Place of Chenna Ramesh and Laxmi Rajam **North:** 100 wide Road, **South:**Open place of Vendor

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

కేసు భయంతో బలవన్మరణం

ఇచ్చన్న (ఫైల్)

మారుతీనగర్, డిసెంబర్ 23: ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వరావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి కేసు భయంతో ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వరరావుపేట గ్రామానికి చెందిన జంగిటి చిన్ననర్సయ్య అలియాస్ ఇచ్చన్న(45), జంగిటి నవీన్(32) శనివారం రాత్రి అడవి జంతువుల వేటకు వెళ్లారు. ఈ క్రమంలో జంగిటి చిన్ననర్సయ్య ఓ మామిడితోట కంచెకు కరెంట్ పెట్టాడు. ఈ విషయం తెలియకుండా నవీన్‌ను విద్యుత్ కంచెకు తగలగా, కరెంట్‌షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు నవీన్ భార్య రజిత చిన్ననర్సయ్యపై ఫిర్యాదు చేసింది. దీంతో కేసుకు భయపడి గ్రామ శివారులోని ఓ మామిడి తోటలో చిన్న నర్సయ్య చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిన్న నర్సయ్య భార్య పుష్ప ఫిర్యాదు మేరకు ఎస్ఐ అనిల్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వసతుల పరిశీలన

మల్యాల, డిసెంబర్23: తాటిపల్లిలో గల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన వసతులను స్థానిక ఎస్ఐ నరేశ్‌కుమార్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హాస్టల్‌లోని వంట గదిని పరిశీలించి, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఆయన వెంట ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మానస, ప్రశాంత్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఈత వనం నరికివేత

కోరుట్ల రూరల్, డిసెంబర్ 23: చిన్న మెట్‌పల్లి శివారు మాదాపూర్ రోడ్‌లో గల ఈత వనాన్ని కొందరు సోమవారం నరికివేశారు. గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తెలిపిన ప్రకారం.. సంఘానికి సంబంధించిన సొంత భూమి హద్దులు ఏర్పాటు చేసుకునేందుకు పక్కనున్న భూమి వారితో మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో సంఘ స్థలంలో ఈత చెట్లు ఉండగా, ఇతర పట్టాదారుల భూముల్లో సైతం ఈత చెట్లు ఉన్నాయి. పట్టాదారుల సొంత భూమిలో ఉన్న 300ఈత చెట్లను సమాచారం ఇవ్వకుండా నరికివేయడంతో ఎక్సైజ్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా. వారిపై కేసు నమోదు చేశారు. కాగా, ఈత వనాన్ని నరికివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు కోరుతున్నారు.

వరి వెదజల్లే పద్ధతిపై అవగాహన

కథలాపూర్, డిసెంబర్ 23: వరి విత్తనాలు నేరుగా వెదజల్లే పద్ధతిపై సోమవారం సిరికొండ గ్రామంలో రైతులకు ఏవో యోగితా అవగాహన కల్పించారు. ఈ పద్ధతిలో వరి సాగు చేస్తే పది రోజుల పంట కోతకు వస్తుందని చెప్పారు. నేరుగా వరి విత్తనాలు విత్తడంతో ఎకరాకు 10 నుంచి 12కిలోలు అవసరం అవుతాయన్నారు. గ్రామంలో 30ఎకరాల్లో రైతులు నేరుగా విత్తనాలు వేశారన్నారు.

మార్కెట్‌ను వినియోగించుకోవాలి: విప్

మార్కెట్‌లో రైతులతో మాట్లాడుతున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, డిసెంబర్23: ధర్మపురి పట్టణంలో అన్ని రకాల సౌకర్యాలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను రైతులు, వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సూచించారు. బీఆర్ఎస్ హయాంలో ధర్మపురి పట్టణంలో రూ.4కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సోమవారం ఆయన పరిశీలించారు. మార్కెట్‌లో గద్దెలు ఎత్తుగా నిర్మించడంతో కూరగాయలు విక్రయించడం ఇబ్బందిగా ఉందని .. రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎత్తుగా ఉన్న గద్దెలను కూల్చాలని విప్ మున్సిపల్ అధికారులకు సూచించారు. ఇక్కడ మండల నాయకులు దేనేశ్, లక్ష్మణ్, రాజేశ్ తదితరులు ఉన్నారు. అంతకుముందు ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామివారి సన్నిధిలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు.

భయం లేకుంటేనే
భవిష్యత్‌కు భరోసా

జగిత్యాల రూరల్, డిసెంబర్23: భయం లేకుంటేనే భవిష్యత్‌కు భరోసా లభిస్తుందని మానవ అక్రమ రవాణా నిరోదక జిల్లా విభాగం బాధ్యురాలు సౌజన్య పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీమ్, షీ టీమ్ సేవలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులు, సోషల్ మీడియా ద్వారా ఎదురయ్యే సమస్యలు ఎదుర్కొనే విధానంపై వివరించారు. ఇక్కడ టీమ్ సభ్యులు ప్రతిభ, లక్ష్మి, పిన్సిపాల్ ఆలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ అధికారి తిరుపతిరెడ్డి, అధ్యాపకులు తిరుపతి, రిజ్వానా ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

మెట్‌పల్లి, డిసెంబర్23: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మెట్‌పల్లి మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, జిల్లా ఉపాధ్యక్షురాలు సుశీల తెలిపారు. అధ్యక్షుడిగా సోమిడి చిన్న అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా తాడూరి యాదగిరి, ఉపాధ్యక్షుడిగా లోకిని కిష్టయ్య, ఉపాధ్యక్షురాలిగా జియ భారతి, కోశాధికారిగా రాజశేఖర్, కార్యదర్శులుగా గురుడు అశోక్, బాస మంజుల, అజయ్, ప్రమీల, రాజేశ్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బత్తిని శివగౌడ్, వీవోటీ కమిటీ కన్వీనర్‌గా శ్రీనివాస్, ఎఫ్ డబ్ల్యూ కమిటీ కన్వీనర్‌గా చింతకుంట రాకేశ్ ఎన్నికైనట్లు ప్రకటించారు. నూతన కమిటీని యూటీఎఫ్ జిల్లా నాయకులు అభినందించారు.

విచారణ జరిపించాలి

- కలెక్టర్‌కు విద్యార్థుల తల్లిదండ్రుల వినతి

జగిత్యాల, డిసెంబర్ 23: పెద్దాపూర్ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులపై జరుగుతున్న వరుస సంఘటనలపై నిజ నిర్ధారణ కమిటీ వేసి.. విచారణ జరిపించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు మూడుసార్లు విద్యార్థులు పాముకాట్లకు గురయ్యారని, అందులో ఇద్దరు మృతి చెందారన్నారు. మరో ఆరుగురు చికిత్సపొంది కోలుకున్నట్లు తెలిపారు. ఇవన్నీ పాముకాట్లతో సంభవించినవేనా? లేదా ఇతరత్రా ప్రయోగాలు ఏమైనా జరుగుతున్నాయా? అనే విషయంపై నిజ నిర్ధారణ కమిటీని వేసి నిజాలను వెలికి తీయాలన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ స్వామి, సంధ్య, వరలక్ష్మి, రవీందర్, రాజేశ్వర్, రవళి, తదితరులు ఉన్నారు.

ఎస్సారెస్పీ కెనాళ్లను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

కెనాళ్లను పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల రూరల్, డిసెంబర్ 23: జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో డీ 53, సారంగాపూర్ మండలం రేచపల్లిలో 12ఎల్1ఆర్, రంగపేటలో 12ఎల్ కెనాళ్లను కలెక్టర్ సత్యప్రసాద్ సోమవారం పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దెబ్బతిన్న డీ 53 కెనాల్ గ్రాస్ట్ మరమ్మతులకు, రేచపల్లిలోని 12ఎల్ఆర్, రంగపేట 12ఎల్ కెనాళ్ల పూడికతీత కోసం అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటి అప్లెక్ ద్వారా జిల్లాలో 64వేల ఆయకట్టు రైతులకు సకాలంలో నీరు అందించాలని సూచించారు. రేచపల్లి కెనాల్ ద్వారా సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల చివరి ఆయకట్టు, రంగపేట కెనాల్ ద్వారా రోళ్లవాగు ప్రాజెక్ట్ వరకు సాగు నీరు చేరుతుందన్నారు. ఇక్కడ ఆర్డీవో మధుసూదన్, డీఆర్‌డీవో రఘువరణ్, డీఈ చక్రునాయక్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, తహసీల్దార్ జమీర్, ఆయాశాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

రైతులను సన్మానిస్తున్న నిర్వాహకులు

రాయికల్, డిసెంబర్ 23: అల్లీపూర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌పీసీఎల్) ఆధ్వర్యంలో సోమవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పంట మార్పిడి, సస్యరక్షణ చర్యల గురించి రైతుల కు ఏఈవో సుమలత వివరించారు. అనంత రం ఏఈవో, రైతులను సన్మానించారు. ఇక్క డ ఎఫ్‌పీసీఎల్ చైర్మన్ అత్తినేని శంకర్, మెక్కొండ రాంరెడ్డి, తంగెళ్ల రమేశ్, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, సీఈవో రాకేశ్, పీఏసీఎస్ చైర్మన్ రాజలింగం, కో ఆర్డినేటర్ అనిల్, డైరెక్టర్లు ఎంబారి వెంకటేశ్, రత్నాకర్‌రావు, తిరుమల శంకర్, అత్తినేని రాజన్న, ఓరుగంటి రాజలింగం, రాజ రెడ్డి, దేవేందర్‌రావు, కట్ట రాజేశ్, ఓరుగంటి రాజు ఉన్నారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జగిత్యాల టౌన్, డిసెంబర్ 23: సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు టీ శరణ్య, ఆర్ శైలజ, ఆర్ హారిక, టీ సహస్ర అర్హత సాధించినట్లు పాఠశాల పీడీ రాధిక తెలిపారు. ఈ నెల 26 నుంచి హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో వారు పాల్గొననున్నట్లు వివరించారు. ఇక్కడ హెచ్ఎం రామానుజన్, జీ జయ, శ్రీలత, ఉపాధ్యాయులు రజాక్, కమలాకర్‌రెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్‌రెడ్డి, రజిత, రాజేందర్, ఉమేశ్, సత్యనారాయణ, కుమార్ ఉన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులు ఐదుగురు ఈ నెల 27న హైదరాబాద్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు వీ అఖిల్, వీ శ్రీరామ్, స్విమ్మింగ్‌లో టీ అక్షిత్, బాక్సింగ్‌లో లోకేష్, లాంగ్‌జంప్‌లో టీ అక్షిత్ పాల్గొనన్నుట్లు హెచ్ఎం దరావత్ చంద్రకళ తెలిపారు. తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను హెచ్ఎంతోపాటు ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బోయినపెల్లి